మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం
22 సెప్టెంబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# నిషేధిత భూముల జాబితాలో పేదలు.

- 22 ఏ క్రింద సింగరేణిలో 3వేల ఎకరాలు.
- రైతులకు అన్ని హక్కులు పునరుద్దించాలి.
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.

**కారేపల్లి సెప్టెంబర్ 21 మీ వార్త ప్రతినిధి:**

పేదల సాగు చేస్తున్న భూములను నిషేదిత జాబితా ఉండటంతో వారు తీవ్రమనోవేదనకు గురవుతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. తెలంగాణ రైతు సంఘం బృందం సోమవారం కారేపల్లి మండలంలో 22ఎ జాబితాలో సాగు భూములు ఉన్న రైతులతో సమావేశాలు నిర్వహించి నిషేధిత భూమిలో ఉన్న సాగు భూమి వివరాలను సేకరించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి పేరుతో వేలాది ఎకరాల సాగు భూములు పార్ట్ -2 లో ఉంచితే నేటి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పేరుతో 22 ఏ జాబితాను మరింత పెంచి రైతులకు ఎలాంటి హక్కులు లేకుండా చేస్తుందని విమర్శించారు. రైతులు తమ సాగు భూమి కి కనీసం బ్యాంకు రుణాలు పొందలేని పరిస్థితి ఉందన్నారు. తమ వారసులకు భూమి బదిలీ చేయుటకు అవకాశం లేదని, భూమి యాజమాని చనిపోయిన తమ వారుసులకు భూమి హక్కులు బదిలీ చేయుటకు రెవిన్యూ అధికారులు 22 ఎ జాబితాను కారణం చూపుతున్నారని తెలిపారు. సింగరేణి మండలంలో 22ఏ జాబితాలో రేలకాయలపల్లి రెవిన్యూ పరిధిలో సర్వే నెం. 107, మాణిక్యారం రెవిన్యూ గ్రామంలో సర్వే నెం. 70 , కోమట్లగూడెం రెవిన్యూ గ్రామంలో సర్వే నెం. 15 లలో సుమారు 2 వేల ఎకరాల తోపాటు ఇతర గ్రామ రెవిన్యూ పరిధిలో మరికొన్ని సర్వే నెంబర్ల కు చెందిన వెయ్యి ఎకరాలు నిషేధీత జాబితాలో ప్రభుత్వం ఉంచిందన్నారు. 22ఏ క్రింది సాగు భూములు ఉండటం వలన బ్యాంకులో తీసుకున్న రుణాలు రెన్యూవల్ కాక పోవటంతో పాటు అధికవడ్డీ తోపాటు పూర్తిగా చెల్లించాలని నోటీసులు పంపిస్తున్నారన్నారు. తక్షణమే



22 ఏ జాబితాలో ఉన్న సాగు భూములను తొలిగించి రైతులకు అని హక్కులు పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ, కారేపల్లి మండల కార్యదర్శి వజ్జా రామారావు, సిఐటియు జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, మాజీ సర్పంచ్లు భూక్యా రమణ, బానోతు సక్రామ్, రైతులు పిప్పల కృష్ణ, గణితి సత్యనారాయణ, తారాచంద్, బుడిగ రాజయ్య, శోభన్, భద్రయ్య, నరసింహారావు, వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గౌరవ వేతనాన్ని దేవాలయాలకు విరాళం.

- దాతృతం సాటిన మాదారం సర్పంచ్ ఉమా నరేష్
- గ్రామపంచాయతీలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం
- మాదారం గ్రామ సర్పంచ్.





**కారేపల్లి సెప్టెంబర్ 21 మీ వార్త ప్రతినిధి:**

గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఎంచుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారంగా 16 నెలల సర్పంచ్ గౌరవ వేతనాన్ని విరాళంగా ప్రకటించడంతో పాటు నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందజేస్తున్న మాదారం సర్పంచ్ ఉమా నరేష్ దాతృత్వానికి నిదర్శనం. మాజీ సర్పంచిగా పనిచేసిన అజ్మీర్ నరేష్ గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేయడంతో గత ప్రభుత్వంలో మూడు పర్యాయాలు ఉత్తమ సర్పంచ్ అవార్డు లకు ఎంపికైన క్రమంలో అదే బాటలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వివరాల్లోకెళ్తే మాదారం సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఉమా నరేష్8 నెలల పదవీకాలంలో అభివృద్ధి పనులకు 4 కోట్ల మంజూరు చేయించడం విశేషం.మాదారం గ్రామపంచాయతీలో ఎస్ టి కాలనీ రామాలయం లో వినాయక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉత్సవాలకు వినాయక చవితి ప్రత్యేక పూజలు పాల్గొని రామాలయ అభివృద్ధికి 20వేల రూపాయలు వినాయక విగ్రహం 10వేల రూపాయలు 40 వేల 101 చీరలను ఎస్టి కాలనీ తండాలో గల ప్రతి ఒక్క కుటుంబలో ప్రతి ఒక్క మహిళకు నాణ్యమైన చీరలు అందజేశారు. అదేవిధంగా మాదారం బీసీ కాలనీలోని విగ్రహానికి 5000 రూపాయలు ఎస్టి కోయ కాలనీలో గల 5000 మరియు 4000 రూపాయలను గోవింద తండ విగ్రహానికి 5000 రూపాయలు మాదారంలో గల మిగిలిన వినాయక చవితి ఉత్సాహ కమిటీలకు సుమారు ఒక లక్ష 5వేలు రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూమదారం సర్పంచ్ గా ప్రభుత్వం అందజేస్తున్న 6500 గౌరవ వేతనాన్ని ఇప్పటివరకు వచ్చిన ఇక రానున్న 16 నెలలకు ఒక లక్ష 5వేల రూపాయలు వివిధ దేవాలయాల ఉపయోగించడం పనులకు చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు సర్పంచ్ గా 8 నెలల పదవీకాలంలో మాదారం గ్రామానికి 3 కోట్ల 20 లక్షలతో విద్యుత్ సబ్స్టేషన్ 20 లక్షల డ్రైనేజీ 20 లక్షలతో సిసి రోడ్డు 20 లక్షలతో మహిళా భవనాలు 30 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి గారు సహకారంతో గ్రామాన్ని మరింత ఉన్నతంగా అభివృద్ధిలో నడిపేందుకు కృషి చేస్తున్నా తెలియజేశారు తన అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తున్న కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలు మంగ వార్డు సభ్యులు అజ్మీర శారద అజ్మీర రజిని అజ్మీర బాలాజీ పాయం మునిందర్ వంకుతోడు భారతి బానోత్ సౌందర్య నగేష్ వినాయక యూత్ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు కాసాని లక్ష్మీనారాయణ కిలారి అప్పారావు కిలారి వెంకటేశ్వర్లు గుర్రం నరసింహారావు తుమ్మోజు రామ్మూర్తి చిన్న సైదయ్య అజ్మీర రవి అజ్మీర మోతిలాల్ సిపిఐ నాయకులు పోతన పోయిన సహదేవ్ పోతన పో యిన రవి + కిట్టు బానోత్ కోటేశ్వరావు పునేమ్ ఎర్రయ్య తిరుమలగిరి నరేష్ బట్టు నరసయ్య ఎ శ్రీనివాస్ రావు బర్ల చారి రావుల నాగేశ్వరరావు దుప్పటి గోవిందు గారు ఏనుగు శివయ్య గౌరీ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాళ్లపురం రహదారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

- సబ్‌కలెక్టర్‌కు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు వినతి.



**చర్ల సెప్టెంబర్ 21 మీ వార్త ప్రతినిధి:** చర్ల మండలం రాళ్లపురం గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రహదారి నిర్మాణానికి త్వరితగతిన అనుమతులు ఇప్పించాలని కోరుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు సోమవారం భద్రాచలం సబ్‌కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాళ్లపురం గ్రామం అటవీ ప్రాంతంలో ఉండటంతో సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లేందుకు, విద్యార్థులు పాఠశాలలకు చేరుకునేందుకు రహదారి లేకపోవడం ప్రధాన సమస్యగా మారిందని తెలిపారు.ఎఅటవీ శాఖ నుంచి రహదారి నిర్మాణానికి అవసరమైన అనుమతులు త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకోవాలని, గ్రామానికి తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వినతిపై సబ్‌కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అటవీ శాఖ అధికారులతో మాట్లాడి రహదారి నిర్మాణానికి అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కూడా తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పరిటాల సంతోష్‌కుమార్‌తో పాటు గ్రామస్తులు ముసికి ప్రవీణ్, ముసికి రాజయ్య, కరాటం గంగయ్య, ముసికి గంగోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతంగా కామేపల్లి హరిజనవాడ అంగన్వాడి కేంద్రం

- స్ఫూర్తిదాయకంగా కిచెన్ గార్డెన్
- ఐసిడిఎస్ సిడిపిఓ ఉమ



**కామేపల్లి, సెప్టెంబర్ 21 మీ వార్త ప్రతినిధి :**



కామేపల్లి హరిజనవాడ అంగన్వాడీ కేంద్రం ను ఐసిడిఎస్ సిడిపిఓ ఉమ సోమవారం సందర్శిం చారు.ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ, పిల్లల హాజరు శాతం, కేంద్రం ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న సేవలు,కిచెన్ గార్డెన్,ప్రీస్కూల్ నిర్వ హణ,పిల్లల ఆట వస్తువులు,త్రాగునీరు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం,బోధన,తదితర అంశాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశా రు.అంగన్వాడీ కేంద్రం ఆదర్శవంతంగా, కిచెన్ గార్డెన్ స్ఫూర్తిదాయకంగా ఉందని తెలిపారు.అదే విధంగా పచ్చదనం, పరిశుభ్రత, ఆకుకూరలు, కూరగాయల పెంపకం పట్ల కూడా సిడిపిఓ సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ,ఆయా, పిల్లలు, తల్లులు,గర్భిణీలు తదితరు లు పాల్గొన్నారు.

## విద్యా సేవలకు 'అక్షర కిరీటి' పురస్కారం.

- తేగడ జెడ్పీహెచ్ఎస్ జీవశాస్త్ర ఉపాధ్యాయిని యాక జయమ్మకు ఘన సత్కారం.

**చర్ల సెప్టెంబర్ 20 మీ వార్త ప్రతినిధి:**



విద్యారంగంలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులకు అందించే గుర్తింపులో భాగంగా చర్ల మండలం తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా సేవలందిస్తున్న యాక జయమ్మకు 'అక్షర కిరీటి' పురస్కారం లభించింది. శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలంలోని పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన 176వ జాతీయ సమ్మేళనంలో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జయమ్మకు 'అక్షర కిరీటి' ప్రశంసా పత్రంతో పాటు మెమొంటోను అందజేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు జీవశాస్త్ర బోధనలో, పాఠశాల అభివృద్ధిలో ఆమె అందిస్తున్న సేవలను నిర్వాహకులు అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇలాంటి పురస్కారాలు మరింత స్ఫూర్తినిస్తాయని వారు పేర్కొన్నారు. జయమ్మకు పురస్కారం లభించడంపై తేగడ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, చర్ల మండల ఉపాధ్యాయులు, తేగడ గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, సన్నిహితులు, ఆత్మీయులు అభినందనలు తెలిపారు.

## గోమ్ము గూడెం లో లక్ష్మీ గణపతి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నప్రసాదం.

**చర్ల, సెప్టెంబర్ 21 మీ వార్త ప్రతినిధి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గుమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సోమవారం 8వ రోజు లక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, దాతల సహకారంతో పాటు గ్రామస్తుల సూచనలు, సలహాలతో ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. కార్యక్రమానికి గ్రామస్తులు, పెద్దలు, పిల్లలు, భక్తులు, దాతలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగ నిర్వహించేందుకు సహకరించిన దాతలు, గ్రామ పెద్దలు, భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నీలాద్రి భాద్రపద మాసం పూజలు నిర్వహించారు.



**సత్తుపల్లి సెప్టెంబర్ 21 మీ వార్త ఆర్ సి:**



పెనుబల్లి మండలం నీలాద్రి నందలి శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారి దేవస్థానం, దేవాదాయ శాఖ, నందు పరాభవ నామ సంవత్సరం భాద్రపద మాసం తిది దశమి 21.09.2026 సోమవారంపురస్కరించుకుని ఉదయానే భక్తులు మొక్కులు. తీర్చుకునికోనేటి స్నానమాచరించి స్వామివారి పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలు జరుపబడినది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యనిర్వహణాధికారి.

## సంజీవ్ గాంధీ నగర్‌లో పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద వితరణ

**26 ఏళ్లుగా అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు**

**కుత్బుల్లాపూర్ :** స్థానికనియోజకవర్గంలోని సంజీవ్ గాంధీ నగర్‌లో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు, అసోసియేషన్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ. గత 26 సంవత్సరాలుగా శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

# మల్లారం రోడ్ కాలనీకి విద్యుత్ వెలుగులు
# కొత్త విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జారే

## ఆదినారాయణ సర్పంచ్ పగడాల రమాదేవి, రాంబాబు

**దమ్మపేట సెప్టెంబర్ 21 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లారం రోడ్డులో ఉన్న కొత్త కాలనీ వాసుల చిరకాల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. కాలనీ ప్రజల అవసరాలను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక చొరవ తీసుకుని, సర్పంచ్ పగడాల రమాదేవి--రాంబాబు సహకారంతో కాలనీలో నూతనంగా విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయించారు. కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటుతో కాలనీ మొత్తం విద్యుత్ వెలుగులతో నిండడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాత్రివేళల్లో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగడంతో పాటు, ప్రజల భద్రతకు కూడా ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాలనీ వాసులు తెలిపారు. తమ సమస్యను పరిష్కరించి కాలనీకి విద్యుత్ వెలుగులు అందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, సర్పంచ్ పగడాల రమాదేవి--రాంబాబులకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దమ్మపేట గ్రామ అభివృద్ధికి కృషి కొనసాగుతుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, దిశా కమిటీ మెంబర్ ఏసుమని, మండల ఉపాధ్యక్షులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, రావు గంగాధర్ రావు, పర్వతనేని వరప్రసాద్, గట్ల సర్వేశ్వరావు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, వేముల



శ్రీనివాసరావు, పిట్టల శీను, గట్టల నాగరాజు, మహిళా నాయకురాలు వనమాల వసంతమాల, కుప్పల రాంబాబు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా గణపతి
# మహా హోమం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.

- మహా హోమంలో పాల్గొన్న ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు దంపతులు
- కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సందర్శించిన సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు దంపతులు.
- భక్తులతో కిటకిటలాడిన గణేష్ మండపం, అనంతరం అన్నసంతర్పణ

**దమ్మపేట సెప్టెంబర్ 21 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** గణపతి నవరాత్రుల సందర్భంగా దమ్మపేట గ్రామంలోని బంజారా కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం గణపతి మహా హోమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మారుతి శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, గణపతి హోమం నిర్వహించడంతో మండపం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలను ఆకాంక్షిస్తూ దమ్మపేట గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, అనిత దంపతులు మహా హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సందర్శించినటువంటి ముఖ్య అతిథి సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మట్టి వినాయకుడిని పూజించాలని పర్యావరణాన్ని కాపాడాలని ఇది మన అందరి బాధ్యత అని తెలియజేస్తూ భక్తులందరికీ ఆ గణనాథుడు ఆయురారోగ్యాలు పాడిపంటలు ప్రసాదించాలని కోరుకుంటూ అందరికీ మరొక్కసారి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు సమర్పించి, దమ్మపేట గ్రామ ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. భక్తులతో కిక్కిరిసిన మండపంషగణపతి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, మహా హోమానికి గ్రామం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, హోమ కార్యక్రమాలతో పరిసర ప్రాంతాలు భక్తిభావంతో మార్మోగాయి. భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



ఘనంగా అన్నసంతర్పణ. మహా హోమం అనంతరం గణేష్ మండపం వద్ద భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకుని నిర్వహించిన పూజలు, మహా హోమం, అన్నసంతర్పణ కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో గణపతి నవరాత్రులను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో దమ్మపేట గ్రామం సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు ఆకాంక్షించారు.

# గణనాథుడే ప్రకృతి స్వరూపం





- మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లి బాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు

**కామేపల్లి, సెప్టెంబర్ 21 మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామం లోని కొత్త కాలనీ సెంటర్ లో మహా అన్నదాన కార్యక్రమాన్ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కొండాయిగూడెం పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమం తరావు సోమవారం ప్రారం భించారు.అంతకు ముందు గణనాథుని వద్ద పూజలు చేశారు.మహా అన్నదాన దాత ఉస్మాన్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు షేక్ రబ్బానీ పాషా- మీరాభి, గణపతి నవరాత్రి ఉత్సవాలను పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను మల్లిబాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు,సర్పంచ్ ధరావత్ అనురాధ,ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు అభినందించారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గణపతి అంటేనే ప్రకృతి స్వరూపమని, ప్రత్యేక పూలు కావాలని పూజ చేయాలని లాంటి నియమాలు లేవని మనకు కనిపించే ప్రతి చెట్ల ఆకులతోనూ మొక్కలతోనూ, గణపతిని పూజించవచ్చని, అందుకే మట్టితో తయారైన గణనాథుడు నవరాత్రుల తర్వాత మళ్లీ గంగమ్మ ఒడిలోకి వెళ్లడం అంతేకాకుండా బుద్ధిలో వినయంలో గణనాథుని మించిన దేవతలు లేరని పురాణాలు చెబుతున్నాయి.మహా శరీరంతో ఉన్నప్పటికీ, వినయ విధేయతలతో తన తల్లిదండ్రులను మెప్పించి దేవతల అందరికంటే ముందు పూజలు అందుకుంటున్నాడు. అందరికి అగ్రగామిగా నిలిచాడు.గణనాథుని సేవించడం వలన సర్వ విఘ్నాలు తొలగిపోతాయని శాస్త్రాలు చెబుతున్నాయని మల్లి బాబు యాదవ్ తెలిపారు.గణపతి సేవలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి ఆ వినాయకుని ఆశీర్వాదాలు ఎల్లప్పటికీ ఉండాలని, గణనాథుని ఆశీర్వాదం వలన గ్రామాలు పల్లెలు, ప్రతి కుటుంబం పచ్చగా, పచ్చని పైరులతో పాడిపంటలతో కళకళలాడాలని కోరుకుంటున్నట్లు, అదే విధంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీస్సులతో గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేటట్లు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు మీరాబి, చంద్రు, కొమ్మినేని పుల్లయ్య,మొగిలి శ్రీను, ఉపగండ్ల వీరభద్రరావు,శీలం పుల్లయ్య,దేరంగుల తిరుపయ్య,పాటిబండ్ల ప్రసాద్,భూక్యా నాగేంద్రబాబు,తురక బిక్షం, రాయల నాగ శంకర్, మంజుల వెంకన్న,చల్ల మల్లయ్య,బానోతు లక్ష్మ,బాదావత్ నాగరాజు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## టేకుల తండాలో లో వోల్టేజీ నివారణకు అదనపు ట్రాన్స్ఫార్మర్

**కామేపల్లి, సెప్టెంబర్ 21 మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి మండలం టేకుల తండాలో లో వోల్టేజ్ నివారణకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొత్త లింగాల ఏ ఈ ఎన్.శ్రీనివాసులు సారథ్యంలో సిబ్బంది సోమవారం అదనపు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు.లో వోల్టేజీతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండటంతో 25 కె వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి లో వోల్టేజీ సమస్యను పరి ష్కరించారు.దీంతో సర్పంచ్ జర్పులా రెడ్డి,ఉప సర్పంచ్ లకావత్ నంద,గ్రామస్తులు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ సుధా శ్రీనివాస్, లైన్మెన్ ముడిక శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్మెన్ బండారు నాగేశ్వరరావు, జూనియర్ లైన్మెన్ నాగరాజు,ఈఆర్టీ భూక్య కాశీరాం, నాగేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శి పి.విజయ్ కుమార్,గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది. బోడ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ మాజీ చైర్మన్ వల్లభినేని గురవయ్య మృతి



**కారేపల్లి సెప్టెంబర్ 21 మీ వార్త ప్రతినిధి:**

కారేపల్లి సొసైటీ మాజీ చైర్మన్ వల్లభినేని గురవయ్య(83)సోమవారం మృతి చెందారు. సింగరేణి మండల విశ్వనాథపల్లికి చెందిన వల్లభినేని గురయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమారుడు వల్లభినేని రామారావు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రవాణా శాఖ ఖమ్మం జిల్లా సభ్యులుగా కొనసాగారు. గురవయ్య మృతికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధులు ఫోనులో పరామర్శించారు. మృత దేహాన్ని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు భాగం హేమంత రావు, గాంధీ, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ ఖమ్మం పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, మాజీ వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ చైర్మన్ తోటకూరి శ్రీనివాసరావు, తాతా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, సోందు, సీపీఎం నాయకులు రేగళ్ల మంగయ్య, సైదులు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.

## ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో
## మరిన్ని పదవులు అలంకరించాలి: ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట సెప్టెంబర్ 21 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు: అశ్వారావుపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు 80వ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేటలోని వారి నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని మరిన్ని ఉత్తమమైన పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.



## బంధువులు, స్నేహితుల మధ్య
## ఘనంగా హన్వితా శ్రీ పుట్టినరోజు వేడుకలు

**చర్ల, సెప్టెంబర్ 21: మీ వార్తా ప్రతినిధి**

తోటపల్లి హన్వితా శ్రీ ఐదవ పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల మధ్య ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా చిన్నారి హన్వితా శ్రీ తన అమ్మమ్మలు, తాతయ్యలు, నానమ్మలు, తాతయ్యలు, మామయ్యలు, అత్తయ్యలు, ఇతర కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకుంది. అనంతరం కుటుంబ సభ్యులు చిన్నారికి కేక్, స్వీట్లు తినిపిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో హన్వితా శ్రీ స్నేహితులు కూడా పాల్గొని చిన్నారితో కలిసి కేక్ కట్ చేసి సందడి చేశారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు చిన్నారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు వేడుకల సందర్భంగా చిన్నారికి బహుమతులు అందజేస్తూ కుటుంబ సభ్యులు ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారి హన్వితా శ్రీ ఆనందంతో కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సందడి చేసింది. వేడుకలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ముగిశాయి



## కామేపల్లి సాయిబాబా ఆలయంలో గణేష్ మండపం
## వద్ద మహా అన్నదానం- భక్తిశ్రద్ధలతో పూజలు

**కామేపల్లి, సెప్టెంబర్ 21 మీ వార్త ప్రతినిధి :**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కామేపల్లి లోని శిరిడి సాయిబాబా మందిరంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత గణేశు నికి వివిధ పార్టీల నేతలు గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్, ఉపసర్పంచ్ అజ్మీర నాగమణి,ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర నాగార్జున రావు లచే వందలాదిమంది భక్తులకి మహా అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు అజ్మీర రామదాస్, అజ్మీర అర్జున్ నాయక్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూక్య శ్రీను నాయక్, బిఆర్ఎస్ మండల నాయకులు అంతోటి అచ్చయ్య,ఆలయ అర్చకులు మొండ్రు పుల్లయ్య గురుస్వామి, ఆరుద్ర బ్రహ్మం,రవి నాయక్, రమేష్ నాయక్, బిక్షం,ప్రేమ్ సింగ్, భూక్య సీతారాములు,మహేందర్, వెంకట్, ఆళ్ల రాము తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో వైకుంఠధామ స్థలాలను శుభ్రపరచాలి

- నీరు,కరెంటు సౌకర్యం కల్పించాలని ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పిస్తున్న బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

నేలకొండపల్లి సెప్టెంబర్ 21 మీ వార్త ఆర్ సి



నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైకుంఠధామలు వైకుంఠధామాల్లో నిరు, కరెంటు,కరెంటు సౌకర్యం లేక చెత్తాచెదారంతో నిండి ఉన్నాయని ఎమ్మార్వో కి మండల గ్రీవెన్స్ లో సంబంధిత అధికారులకు వినతి పత్రం సమర్పించిన బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ నాయకుల బృందం. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ...గ్రామాల్లో వైకుంఠధామాల్లో ఉన్న సమస్యలను గ్రామ నాయకులు పట్టించుకోక కరెంటు,నీరు లేక చెత్తాచెదారంతో నిండి ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వైకుంఠధామాలకు లక్ష రూపాయలు ఖర్చుపెట్టిన ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్నాయని అన్నారు. తక్షణమే వైకుంఠధామ స్థలాన్ని శుభ్రపరిచి ఉపయోగకరంగా ఉండేలా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు మల్ల బోయిన గోవిందరావు, పురాణం దివాకర్,కొండ హర్షవర్ధన్,ధారావత వీరు నాయక్,గల్లా చక్రపాణి,పిట్టల సూరిబాబు,బానోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ దఫా భూ సేకరణ లో ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలి

- అడవి మద్దులపల్లి రైతులు కలెక్టరేట్ ఎదుట నిరసన, వినతి

కామేపల్లి, సెప్టెంబర్ 21 మీ వార్త ప్రతినిధి :





సీతారామ ప్రాజెక్టు భూ సేకరణ లో భాగంగా కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి లో మరోసారి భూ సేకరణ కు ప్రభుత్వం సర్వే చేపట్టడంతో రైతులు తమ సాగు భూములు కు ఆరు సంవత్సరాల క్రితం ప్రకటించిన పరిహారం అవార్డు తో సంబంధం లేకుండా ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఎకరాకు ఇరవై ఐదు లక్షల రూపాయల పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ కు విజ్ఞప్తి చేశారు.సోమవారం భూ నిర్వాసిత రైతులు కలెక్టరేట్ ఎదుట తమ భూములకు సరైన పరిహారం అందించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు.అనంతరం కలెక్టర్ దివాకర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ లు మాట్లాడుతూ ..నిర్వాసిత రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలి అని విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ అడవి మద్దులపల్లి లో ప్రస్తుత భూ సేకరణకు నూతన అవార్డు ప్రకటిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టేకుల తండా సర్పంచ్ రెడ్డి , మద్దులపల్లి మాజీ సర్పంచ్ జార గోపయ్య,కల్తీ ప్రవీణ్,మారం వెంకటప్ప రెడ్డి, కోనేటి కృష్ణ, సత్తి పాపయ్య, వెంకటేష్, వీరాస్వామి, చిన్న , వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నేత గుండెపోటుతో మృతి.

ఖమ్మం, సెప్టెంబర్ 21,మీ వార్త ప్రతినిధి.



ఖమ్మం నియోజకవర్గం తెలంగాణ రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కిలారు రామారావు 67 ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు విషయం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటీ సభ్యులు మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర వారి స్వగృహానికి వెళ్లి వారి భౌతిక కాయానికి పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం మాట్లాడుతూ రామారావు తెలుగుదేశం పార్టీలో కీలకంగా పని చేశారని వి.వెంకటాయపాలెం గ్రామానికి యూత్ అధ్యక్షుడిగా, ఉప సర్పంచ్ గా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ గా పని చేశారని వారు మృతి చెందడం పార్టీకి తీరనిలోటని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వీరితోపాటు వడ్డూరి బాబు, అంబడిపూడి లెనిన్, ప్రసాద్, నరసింహారావు, తదితరులు ఉన్నారు.

## దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతం

దమ్మపేట సెప్టెంబర్ 21 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:



దమ్మపేట మండల కేంద్రంలో స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మంది గర్భిణీలకు ఘనంగా సామూహిక శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిన్న అరుణాచలం క్షేత్ర వ్యవస్థాపకులు మరియు పీఠాధిపతులు శివనాగ స్వామి పాల్గొని మహిళలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, మండల హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, హెడ్ నర్సు రత్న, ఏ.ఎన్.ఎం లు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు సోయం వీరభద్రం, అయ్యప్ప దేవాలయ కమిటీ ట్రస్ట్ అధ్యక్షులు పసుమర్తి రామభద్రం కుసుమ దంపతులు, మహిళా మండలి సభ్యులు, ఆర్యవైశ్య మహిళా విభాగం దారా రాణి సుధా, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, హిందూ సంఘాల అధ్యక్షులు గిద్దా కొండయ్య, హనుమాన్ చాలీసా బృందం ముఖ్యులు కొండపల్లి వర్ధనమ్మ, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదనంతరం నిర్వహించిన అన్నదానంలో అధిక సంఖ్య లో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బలోపేతానికి

# ఐక్యంగా ముందుకు సాగాలి

- గుంపెనగూడెంలో ముఖ్య నేతల సమావేశం

చర్ల, సెప్టెంబర్ 21: మీ వార్తా ప్రతినిధి

చర్ల మండలం గుంపెనగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. గుంపెనగూడెం వార్డు సభ్యుడు బంటు వెంకటేశ్వరరావు అధ్యక్షతన, మండల నాయకులు మెంతుల నాగరాజు నివాసంలో ఈ సమావేశం జరిగింది. సమావేశానికి భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మానే రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మానే రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రజలు ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

రాబోయే రోజుల్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త చురుగ్గా పనిచేయాలని సూచించారు. ఎన్నికలు ఏవైనా పార్టీ విజయమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. గుంపెనగూడెం గ్రామంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించి, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య సమన్వయం పెంచుకోవాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు అండగా నిలుస్తూ, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో భద్రాచలం



డివిజన్ నాయకులు, గుంపెనగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర తపస్వికి అక్షర కిరీటం

- భద్రాచలంలో సత్తుపల్లి వాసికి అరుదైన గౌరవం

సత్తుపల్లి సెప్టెంబర్21మీ వార్త అర్ సి



కవిత్వమనేది కేవలం పదాల కూర్పు కాదు, అది సమాజపు అంతరంగాన్ని తట్టిలేపే అక్షర ఆయుధం, మహాకవి శ్రీశ్రీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తున్న శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలంలోని పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళావేదికపై జరిగిన 176వ జాతీయ ద్విశతాధిక కవి సమ్మేళనం అద్భుత ఘట్టాల నడుమ దిగ్విజయంగా ముగిసింది, ఈ సాహితీ సంగ్రామంలో సత్తుపల్లి ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులైన కవి పోతర్లంక జయరామ్ తన గళంతో, కలంతో సత్తా చాటి అక్షర కిరీటి బిరుదు అందుకున్నారుసాహిత్య సౌరభాల సమ్మేళనంతెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి సుమారు 200 మందికి పైగా లబ్ధప్రతిష్ఠులైన కవులు, రచయితలు ఈ వేడుకకు పోటెత్తారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ ఐఏఎస్, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరి భూషణం, జాతీయ ప్రణాళిక అధికారి పార్థసారథి, అధికార ప్రతినిధి జి. వరలక్ష్మి విచ్చేశారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ సమ్మేళనంలో సత్తుపల్లి కి చెందిన పోతర్లంక జయరామ్ గురు ఆవేదన అని వ్రాసిన తన యొక్క కవితను చదివి వినిపించారు. సమాజంలో గురువు పాత్ర, నేటి విద్యావ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను హృద్యంగా అక్షర రూపంలోకి తెచ్చి సభికుల ప్రశంసలందుకున్నారు

**భక్త రామదాసు వంశీయుల చేతుల మీదుగా ఘన సన్మానం**

ఉపాధ్యాయ లోకం పట్ల తన కవిత ద్వారా అమూల్యమైన భావాలను వ్యక్తపరిచిన జయరామ్‌ను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు, భక్త రామదాసు వంశీయుల ఆధ్వర్యంలో జయరామ్‌కు అక్షర కిరీటి బిరుదుతో పాటు జ్ఞాపిక అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానం జరిగింది. భద్రాచల గడ్డపై సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలను ఆయన ఇనుమడింపజేశారు.



అక్షరాల వెలుగులో సమాజాన్ని చైతన్యవంతం చేస్తున్న కవుల కృషి ఎనలేనిది. జయరామ్ లాంటి కవులు ఇలాంటి జాతీయ వేదికలపై బిరుదులు అందుకోవడం సత్తుపల్లి సాహిత్య లోకానికి గర్వకారణం, పోతర్లంక జయరామ్ కు అక్షర కిరీటి బిరుదు రావడంతో సత్తుపల్లి మండలంలోని కవులు, శ్రేయోభిలాషులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా కుట్రలు:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు-రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య**

**హైదరాబాద్** : శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారిబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో సైతం రిజర్వేషన్లు కల్పించాలి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు-రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి బీసీలే పునాదిరాళ్లు అని, అలాంటి బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా అగ్రవర్ణాలు కుట్రలు పన్నుతున్నాయని శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ఆరోపించారు. కాచిగూడలో జరిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశానికి మధుసూదనాచారి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మధుసూద నాచారి మాట్లాడుతూ. ప్రపంచాన్ని శాసించేది రాజ్యాధికారం, డబ్బేనని, అవి ఉన్నవారే నేటి సమాజంలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. బీసీలు ఎదగకుండా కులాల వారీగా విభజించి అణగదొక్కుతున్నారని, అందుకు వ్యతిరేకంగా బీసీలంతా ఏకమై ఉద్యామిం చాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.'బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి. బీసీల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రీమిలేయర్‌ను తక్షణమే తొలగించాలి.కేంద్రస్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్‌తో బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటుచేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ ఓబీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు దానకర్ణచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు, రవికుమార్ ముదిరాజ్, రామరాజ్, అల్లం యాదయ్య, చెన్నయ్య, జీ మల్లేశ్, సీ రామమూర్తి, శ్రీశైలం, శ్రీనివాస్‌గౌడ్, ప్రదీప్, నగేశ్‌రాజ్, గౌతం, నీలం వెంకటేశ్, సీ రాజేందర్, నిఖిల్ పాల్గొన్నారు.

## కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీసభ్యులు

**వనపర్తి** : వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోగల రాజనగరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కుల వివక్షత కారణంగా స్కావెంజర్ను విధుల నుండి తొలగించిన విషయం గురించి కలెక్టర్ కి విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం యుపిఎస్ పాఠశాలలో స్కావెంజర్‌గా గత పది సంవత్సరాల జీతాలు లేకుండా కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న ఎస్సీ కులానికి చెందినటువంటి మహిళను ఎలాంటి కారణాలు లేకుండా కుల వివక్షత కారణంగా విధుల నుండి తొలగించడం జరిగింది. విద్యాశాఖకు సంబంధించిన అధికారులు త్వరగా విచారణ చేయాలని డిమాండ్. త్వరగా ఆమెకు మళ్ళీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లాఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పక్షాన తెలియజేస్తున్నాము.ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చింతకుంట విశ్వం బాబు, మాదారి భోజరాజు జాతీయ మాలల ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్ మరియు కొమ్మవారి మస్తాన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ గంధం నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సలహాదారులు గంధం గట్టయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలం ఏర్పాటు చేయాలి

- ప్రజావాణిలో విన్నవించిన గిరిజన లంబాడీలు

కామేపల్లి, సెప్టెంబర్ 21 మీ వార్త ప్రతినిధి :




మండల కేంద్రమైన కామేపల్లిలో సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి అవసరమైన స్థలం ను ఏర్పాటు చేయాలని గిరిజన లంబాడీల నాయకుడు బాదావత్ శ్రీను కోరారు.కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గిరిజన లంబాడిలతో కలిసి శ్రీను ఈ మేరకు లిఖితపూ ర్వకంగా ఎంపీడీవో ధరావత్ సోంలాల్, తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు లకు విన్నవించారు.అనంతరం శ్రీను మాట్లాడుతూ

మండలం లో 24 పంచాయతీలో గిరిజన లంబాడీలు అధికంగా ఉన్నా సేవాలాల్ మహారాజ్ గుడి లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల హెడ్ క్వార్టర్ లో సేవాలాల్ మహారాజ్ గుడి కోసం స్థలం ఏర్పాటుచేసి ఆలయం ను నిర్మించాలని కోరారు.

మాజీ సర్పంచులు జరపల రామ్ సింగ్,అజ్మీర రాందాస్ మాట్లాడుతూ లంబాడీల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ మేరమ్మ దండియాడిలా ఆలయంను నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అజ్మీర కృష్ణ,కిట్టు,ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఓ చివరి రోజు 5.67 రెట్ల సబ్‌స్క్రిప్షన్




నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ముగిసింది సోమవారం చివరి రోజు నాటికి మొత్తం 5.68 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. బీఎస్ఈ డేటా ప్రకారం.. మొత్తం 8.86 కోట్లు షేర్లకు గానూ 50.21 కోట్లు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్వెస్టర్ బయ్యర్ల నుంచి అధిక డిమాండ్ వచ్చింది. ఎన్ఎస్ఈ రూ.22,569 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో దేశంలోనే రెండో అతిపెద్ద ఐపీఓగా వచ్చింది. సెప్టెంబర్ 17న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. నేటితో (సెప్టెంబర్ 21న) ముగిసింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 6.54 రెట్ల సబ్‌స్క్రిప్షన్ నమోదుచేసింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా నుంచి 1.31 రెట్ల సబ్‌స్క్రిప్షన్ మాత్రమే అందుకుంది. ఎక్కువగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల నుంచి 12.68 రెట్ల సబ్‌స్క్రిప్షన్ నమోదుచేసింది. సెప్టెంబర్ 23న డీమ్యాట్ ఖాతాల్లో షేర్ల కేటాయింపులు ఉంటాయి. సెప్టెంబర్ 24న కంపెనీ షేర్లు బీఎస్ఈలో లిస్ట్ కానున్నాయి